## ఘనంగా అంకాలమ్మ బోనాలు



**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 14:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ శ్రీ గోపయ్య స్వామి స్వయంభుఅంకాలమ్మ బోనాలు క న్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై డప్పు వాయిద్యాలు, కోలాటాల న డుమ బోనాలను సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవడం తో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కార్యక్రమంలో అన్ని గ్రామాల మహిళలు మంగళారతులతో బోనాలతో అమ్మవారికి సమర్పించారు

## ఘనంగా హెూలీ వేడుకలు




**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 14:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగాజరుపుకున్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నపిల్లలు బాటిళ్లలో రంగులు కలిపి ఒకరికొకరు చల్లుకున్నారు. మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు. పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హెూలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ హెూలీ వేడుకలో అనపర్తి వీరన్న, గుర్రాల లింగయ్య, సయ్యద్ బాలేషా,ప్రశాంత్,ఫోటో గ్రాఫర్ శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 14:** మండలంలోని అజ్మీరతండా జీపీ పరిధిలోని వాంకుడోతు తండాకు చెందిన వాంకుడోతు భీమా(46) ఫిబ్రవరి 23న భీమా భార్య బుజ్జి కుటుంబ తగదాలతోనిప్పటించుకుని చికిత్స పొందుతూ ఫిబ్రవరి 27న మృతి చెందింది. భార్య మృతి చెందడంతో మనస్థాపం చెందినభీమా ఈ నెల 3న పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం దవాఖనకు తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. దీంతో శు క్రవారం మృతి చెందినాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు స్థానిక ఎస్సై మాలోతు సురేష్ శు క్రవారం తెలిపారు

## హెూలీ సమరాల్లో పాల్గొన్న పి ఈ టి నగేష్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని హెూలీ పండుగ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది సంతోషంగా పాల్గొన్న మాలోత్ దేవేందర్ ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు స్నేహితులు మాజీ సర్పంచ్ గోపి,శ్రీను, నగేష్, రాము, మరియు వెంకన్న, సంతోషంగా స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ సంబరాలు

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో నెక్కొండ మండల పరిధిలోని నాయకులు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు సత్యనారాయణ రెడ్డి, చెంచారావు,గౌతమి సుధాకర్ రెడ్డి,సరస్వతి మల్లారెడ్డి, నరేష్, దాసరి శ్రీనివాస్,అదే విధంగా పులి రమేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో హెూలీ వేడుకలు

- ఆటపాటలతో మహిళలు
- హెూలీ సంబరాలతో మహిళలు
- కోడిగుడ్లతో కలర్లుతో హెూలీ సంబరాలు








**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 14:** పల్లెల్లో ఘనంగా హెూలీ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల వ్యాప్తంగా హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నపిల్లలు బాటిళ్లలో రంగులు కలిపి ఒకరికొకరు చల్లుకున్నారు. మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు. పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హెూలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు సిహెచ్ నాగలక్ష్మి. గౌని లక్ష్మి. సిహెచ్ స్వప్న. గడ్డం కవిత. జయ. కొండపత్తిని ఉమా. గౌనిప్రవళిక. శివాని. అనూష.తోపాటు మహిళలు యువకులు

## దాసరి మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మార్చి14:** దాసరి మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ–రాజేందర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు దాసరి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి శుక్రవారం సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం దాసరి మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి మల్లయ్య తొర్రూరు ఉప సర్పంచ్ గా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా, పిఎసిఎస్ వైస్ చైర్మన్, చైర్మన్ గా, పిసిసి సభ్యులుగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి అనేకమంది యువకులను ప్రోత్సహించి రాజకీయ ప్రజాసేవలు అందించిన వ్యక్తి దాసరి మల్లయ్య అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు మరువలేనని అన్నారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు

## తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు మృతి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మార్చి 14:** తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ గతంద్రి సుంచు రాములు అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మరణవార్త తెలియగానే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపేందుకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి నివాసానికి చేరుకున్నారు వారు సుంచు రాములు గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుంచు రాములు మంచి వ్యక్తిత్వం కలిగిన గొప్ప మనసున్నవారు. ఆయన మరణం ఆయన కుటుంబానికి, స్నేహితులకు, గ్రామస్తులకు తీరని లోటు.ఈ క్లిష్ట పరిస్థితిలో వారి కుటుంబానికి నేను అండగా ఉంటాను. దేవుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలి" అని అన్నారు ఝాన్సి రెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు, బ్లాక్ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు



## మండల కేంద్రంలో హెూలీ సంబరాల్లో పాల్గొన్న విలేకరీ మిత్రులు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విలేకరులు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఆఫ్ పోలీస్ నెక్కొండ మండల ఫ్రెండ్లీ పోలీస్ ఎస్ ఐ మహేందర్ రెడ్డి తో పాటు హెూలీ సంబరాలను నెక్కొండ మండల కేంద్రంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా మండల కేంద్రంలో ప్రతి ఒక్కరిని పర్యవేక్షిస్తూ హెూలీ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరి మిత్రులు అక్షర జ్యోతి బోళ్ల రంజిత్, ఆంధ్రజ్యోతి శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు, వెలుగు ప్రభాకర్, టైమ్ న్యూస్ మోడం సురేష్, దిశ ఎలికట్టె శ్రీనివాస్,కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలోని శాంతి భద్రతల దృష్ట్యా ఎస్సై మరియు విలేకరులు పర్యహిస్తూ సంబరాలు ఘనంగాళ నిర్వహించడం జరిగింది.

## ఆ శంకరుని వెంట ప్రమథ గణాలు

- ఈ శంకరుని వెంట కాంగ్రెస్ సైన్యాలు
- షాద్ నగర్ పట్టణంలో కన్నుల పండుగగా రంగుల హెూలీ
- రంగు రంగుల హెూలీ... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫుల్ జాలీ






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్14:** ఒకప్పుడు చరిత్ర చూసుకుంటే ఆ ఆదిదేవుడైన శంకరుని వెంట ప్రమథ గణాలు నడవగా, ఈనాడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంట కాంగ్రెస్ సైన్యం నడుస్తూ హెూలీ పండుగను ఉర్రూతలూగిస్తున్నారు. షాద్ నగర్ పట్టణంలో హెూలీ పండుగ అత్యధికంగా కన్నుల పండుగగా సాగుతుంది. ఈ సంవత్సరం హెూలీ అందరికీ ప్రత్యేకంగా గుర్తుండే విధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెూలీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన హెూలీ పండుగ ఉత్సవాలలో నాయకులు కార్యకర్తలతో కలిసి పాటలకు డ్యాన్సులు స్టెప్పులు వేసి హెూలీ పండుగకు మరింత ఊపు తెచ్చారు. అదేవిధంగా నాయకులు కార్యకర్తలతో కలిసి పిల్లలలో పిల్లాడిగా, పెద్దలలో పెద్దవాడిగా, నాయకులకే నాయకుడుగా హెూలీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి కాలేజీ రోడ్డు, గంజ్ పటేల్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలతో మమేకమై హెూలీ పండుగ సంబరాలను అంబరాన్ని అంటిస్తున్నారు. ఈ హెూలీ పండుగ ఉత్సవాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మార్చి 14:** రాయపర్తి మండలంలోని బంధనపల్లి గ్రామంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణమహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులతో కోలాహలంగా కళ్యాణ మహెూత్సవం ప్రతీ ఏటా వైశాఖ శు ద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవాన్ని గ్రామస్థులు, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు హాజరై స్వామివారి అనుగ్రహాన్ని పొందారు వేద మంత్రాలతో ఆలయ పరిసరాలు గానమయం కళ్యాణోత్సవం సందర్భంగా వేదపండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలు పఠిస్తూ పూజలు నిర్వహించారు స్వామి వారి కళ్యాణాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అన్నదానం, తీర్థ ప్రసాదాలు, హారతులు నిర్వహించబడ్డాయి స్వామివారి ఆశీర్వాదంతో ప్రజల సంక్షేమం ఝాన్సి రాజేందర్ రెడ్డిఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలోని ఐక్యత, సంస్కృతి, భక్తిభావాన్ని పెంపొందిస్తాయి. స్వామివారి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు శాంతి, సుభిక్షత కలగాలి" అని కోరారు. ప్రజల సంక్షేమం కోసం తమవంతు కృషి చేస్తామని, ఆలయ అభివృద్ధికి తనకు తోచినంత సహాయం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు భజనలు పాడుతూ, హారతులు ఇస్తూ స్వామివారి మహిమను కొనియాడారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించారు ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, భక్తులు, గ్రామస్థులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు



